**Persecuted Christians Forum –Toll Free Helpline: 1800 3090 777 (Emergency Services).**

పర్సెక్యూటెడ్ క్రిస్టియన్ ఫోరం, మరొక సంచలనం,
సక్సస్ ఫుల్ గ 1) టోల్ ఫ్రీ నంబర్ సాధించాం , 2) సొసైటీ రిజిస్ట్రేషన్ , 3) ఫర్మ్ రిజిస్ట్రేషన్, 4) ఇండస్ట్రీ రిజిస్ట్రేషన్ , 5) జి ఎస్ టి రిజిస్ట్రేషన్, 6) వెబ్ సైట్, 7) లేబర్ లైసెన్స్ అన్ని తీసుకున్నాము. ఇక మిగిలింది, 8) ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ రిజిస్ట్రేషన్, 9) ఈ ఎస్ ఐ, పి ఎఫ్, 10) లీగల్ ఎయిడ్ ఏజెన్సీ, 11) ఆర్ ఎన్ ఐ, 12 ) మొబైల్ యాప్ , 13) ఆన్ లైన్ క్రిస్టియన్ డైరెక్టరీ, 14) ఫ్రీ హెల్త్ & మెడికల్ సర్వీస్ ఏజెన్సీ, 15) సెక్యూరిటీ అండ్ మెయింటెనెన్స్ సర్వీసెస్ లైసెన్స్ .

1- పిసిఎఫ్ ఎందుకు? ఎలా, ఎవరికి ప్రయోజనం, ఎవరు చేయాలి, ఎప్పుడూ చేయాలి, అనే విషయం ఆలోచించండి,

క్రైస్తవ సమాజానికి గతంలో ఎన్నడూ లేని విధంగా 1) సామాజిక సేవలు, 2)ప్రభుత్వపరమైన శాఖల సేవలు , 3) రాజ్యాంగపరమైన పరిరక్షణ సేవలు, 4) మరియు రాజ్యాధికారమైన రాజకీయరంగ సేవలు, 5)మానవ హక్కులు, మహిళ, కార్మిక, బాల హక్కులను 6) ఆధ్యాత్మిక , సువార్త ప్రకటన, ప్రచార సేవలు, 7) ప్రేయర్ ఫెలోషిప్, క్రిస్టియన్ సంస్థల మధ్య ఐక్యత సేవలు మొదలగు సేవలు కొన్ని ఉచితముగా, కొన్ని తక్కువ చార్జీలు, కొన్ని వాస్తవ చార్జీలు, మరి కొన్ని అవసరాన్ని బట్టి అధిక చార్జీలు వసూలు చేసి పటిష్టమైన సేవలు క్రైస్తవ సమాజానికి అందించేందుకు ఒక మల్టీ పర్పస్ హెల్ప్ లైన్ ను ప్రారంభించినాము.

2 మన భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తర్వాత, గతంలో మన క్రైస్తవ సమాజానికి ప్రపంచవ్యాప్తంగా జాతీయ రాష్ట్రీయ జిల్లా మరియు డినామినేషన్ చర్చి విభాగాలు తరపున కేవలము "ప్రేయర్ హెల్ప్ లైన్స్ " ఆత్మీయ ప్రార్థనలకు మాత్రమే ఉండేవి. ఆ తర్వాత భారత దేశంలో సువార్త ప్రకటనకు అభ్యంతరాలు, క్రైస్తవులపై, చర్చిలపై దాడులకు మరియు మతపరమైన దాడుల నుండి రక్షణకు పర్సిక్యూషన్ మీద పనిచేసే సంస్థలు యునైటెడ్ క్రిస్టియన్ ఫోరమ్ UCF 1800-208-4545 , ఎ డి ఎఫ్, పర్సిక్యుటేడ్ రిలీఫ్ వంటి Helpline No 1800-1234-461 అత్యవసర హెల్ప్ లైన్ ను 2, 3, ప్రారంభించాయి, వాటికీ అన్ని అనుమతులు ఎఫ్ సి ఆర్ ఎ పర్మిషన్ , ఫారిన్ ఫండింగ్ , FCRA ఉన్న సంస్థల ద్వారా ప్రత్యక్ష,పరోక్ష ఆర్థికసహాయం ఉండేది, అయితే అవి కేవలము దాడుల సమాచారాన్ని సేకరించి బాధితులకు కొద్దిపాటి న్యాయపరమైన వైద్య చికిత్సలు వారికి ఆర్థిక సహాయం అందించేందుకు మాత్రమే పరిమితం అయ్యాయి. తాజాగా ప్రస్తుతము బిజెపి కేంద్రప్రభుత్వం FCRA నిబంధనల వలన అవికూడా పనిచేయని అంతిమ స్థితి వచ్చింది. ఒక దాడులు కాకుండా
మిగిలిన 9 విషయాల్లో సంక్షేమము మరియు సామాజిక సేవ ప్రభుత్వ సంస్థల సేవలు, ఇతర న్యాయపరమైన వ్యక్తిగత న్యాయపరమైన సలహాలకు ఒక టోల్ ఫ్రీ నంబర్ పెట్టాలనే సోయి ,ఆలోచన ఎవరికీ లేదు, క్రైస్తవ సమాజానికి అన్ని విషయాల సలహా సూచనలు అందించేందుకు ఒక హెల్ప్ లైన్ కూడా లేదు.రాలేదు, భవిష్యత్ లో కూడా రాదు.

3- క్రైస్తవ మత విశ్వాసాల ప్రకారం క్రైస్తవులకు ఆధ్యాత్మికమైన ఆశీర్వాదములు అందించేందుకు మాత్రమే మన మత సంస్థలు, చర్చిలు ప్రార్థన మందిరాలు డినామినేషన్ లు పరిమితమై ఉన్నాయి, మన క్రైస్తవ విశ్వాసులకు, సామాజికమైన భౌతిక శారీరక ఆరోగ్య విద్యాపరమైన సమస్యలు పరిష్కరించడానికి, ప్రభుత్వ విభాగాల అధికారుల ద్వారా వచ్చే సమస్యలు పరిష్కరించడానికి, మన మత సంస్థలైన చర్చిలో డినామినేషన్లు మత బోధకులైన పాస్టర్లు బిషప్ లు సువార్తికులు వారి ఫ్యామిలీ మెంబర్స్ ఫాదర్స్, నన్స్ మతగురువులు ఎవరూ కూడా చొరవ తీసుకోరు. ఎటువంటి వ్యక్తిగతమైన విషయాలకు కూడా కేవలం ప్రార్థనలతో సరిపెట్టి వారిని వారి సొంత ప్రయత్నానికి ప్రోత్సహించేవారు. ఇది మంచిదే , కానీ

4- ఆ సమయంలో క్రైస్తవ విశ్వాసులు అన్ని డినామినేషన్లకు చెందినవారు రోమన్ క్యాథలిక్ ప్రొటెస్టు ప్రొటెస్టెంట్ సి ఎస్ ఐ బాప్టిస్ట్ హెబ్రోను పెంతుకోస్తు, లూథరన్, ఇండిపెండెంట్ డినామినేషన్లు మరియు స్టార్ లైన్ డినామినేషన్లు కల్వర్ టెంపుల్ జే సి ఎన్ ఎం ఇతర సంస్థలు అన్నీ కూడా క్రైస్తవుల వ్యక్తిగత సమస్యల పరిష్కరించడానికి ఎటువంటి ప్రయత్నంచేయలేదు, ఎటువంటి వేదికలు కనీసం ఎటువంటి సలహా సూచనలు హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేయలేదు. అందుకు కేవలం ఆధ్యాత్మిక సంస్థలు వారికున్న పరిధిలో ఆధ్యాత్మిక మతసేవ కార్యక్రమాలు మాత్రమే చేయడానికి నిర్ణయించుకున్నారు, కారణం ఒకటి 1. బైబిల్ వాక్యానుసారము, 2. రాజకీయ ఒత్తిళ్లు, 3. ప్రభుత్వ అధికారుల నుంచి వేధింపులు ఇతర కారణాల వలన ఈ ప్రయత్నం మన దేశంలో జరగలేదు. జరిగించాలని ఆలోచన కూడా చేయలేదు.

5- అప్పుడు అమాయకులైన క్రైస్తవ విశ్వాసులు నాతో నీతో సహా మరియు పాస్టర్లు బిషప్ లు కొన్నిసార్లు పేరు, ప్రఖ్యాతులు కలిగిన ప్రముఖ డినామినేషన్ బిషప్ లు చర్చిలు కూడా వ్యక్తిగత అంశాలకు వారి సంస్థ పరమైన అంశాలకు హిందువులు, క్రైస్తవేతరుల పైన ఆధార పడవలసి వచ్చేది నేటికీ అదే విధానం కొనసాగుతుంది. అయితే అయితే మన క్రైస్తవ విశ్వాసం కలిగి, వివిధ హోదాలలో వివిధ శాఖలలో వివిధ వృత్తుల్లో ఉన్న వారిని ఐక్యం చేసి వారితో మన సమస్యలు మనమే పరిష్కరించుకొని మన డబ్బు మన సర్వీస్ ఛార్జీ మనవారికి చెల్లించుకొని ఒక ప్రత్యేకమైన సేవా విభాగము సేవా వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ప్రస్తుతం ఎంతో ఉంది,

6- గతంలో అంతగా అవసరం పడలేదు కానీ, ప్రస్తుతము అన్ని రంగాల్లో క్రైస్తవ మత వ్యతిరేక అధికారులు క్రైస్తవ మత వ్యతిరేక వ్యక్తులు సంస్థలు ప్రస్తుత కాలంలో దేశవ్యాప్తంగా మన విశ్వాసులను మనలను సేవకులను ఇబ్బంది పరుస్తున్న సందర్భాలు ఈ రోజుల్లో అనేకముగా ఉన్నవి కాబట్టి ఇప్పటికైనా ఇప్పటికైనా మేల్కొని మన క్రైస్తవ సమాజంలోని వివిధ హోదాల్లో ఉన్న వ్యక్తులను సంస్థలను వివిధ వృత్తుల వారిని వివిధ సేవలు చేస్తున్న వారిని అందరిని ఐక్యం చేసి మన సమస్యలు మనమే పరిష్కరించుకొని మన సమస్యల పరిష్కారానికి మనవారిని ఆశ్రయించి మనవారికి కావలసినంత సర్వీస్ ఛార్జీలు ఇచ్చి వ్యక్తిగతంగాను మరియు నమ్మకంగా మన పనులు మనం చేసుకోవడానికి ఒక టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాము , అదే **1800 3090 777.**

7-ఇది చాలా పెద్ద పని, చాలా గొప్ప కార్యము, ఐక్యతలేని మన క్రైస్తవ సమాజమం మధ్యలో , వివాదాలు, విబేదాలు, ఆరోపణలు, అవహేళనలు , అనుమానాలు , అపహాస్యాలు అన్ని భరించి కొనసాగించడం చాలా కఠినమైనది, ఎంతో ఖర్చుతో ,రిస్క్ తో కూడినది, పెద్ద డినామినేషన్స్, కార్పోరేట్ క్రిస్టియన్ సంస్థలు ఇలా చేయడం ఆలోచించడానికి కూడా సాధ్యం కానీ, నమ్మలేని ప్రయత్నం, అయినప్పటికీ కూడా విశ్వాసంతో మేము ప్రార్థన పూర్వకంగా మొదలెట్టాము, మరియు ప్రస్తుత అవసరతను బట్టి,

రాబోయే రోజుల్లో మనకు జరగబోయే ప్రమాదాన్ని గమనించి, దీన్ని కొనసాగించాలని తీర్మానం చేస్తున్నాము, ఇప్పటికే ఇండియాలో 13 రాష్ట్రాలలో మతమార్పిడి నిరోధక చట్టం అమలులో ఉన్న వారికీ ఈ టోల్ ఫ్రీ ఎంతో ఆవశ్యకం , కానీ ఎఫ్ సి ఆర్ ఏ ఫండింగ్ ఉన్న సంస్థలు చట్టం నిబంధనలు ఉల్లంఘించి బహిరంగంగా క్రైస్తవ దాడుల బాధితులకు సహాయం చేయలేని దుస్థితిలో ఉన్నవి.

8- కావున పెద్ద పెద్ద వారితో కాకుండా సాధారణ క్రైస్తవ యువకులు, మహిళలు, రిటైర్డ్, నిరుద్యోగులు, చిన్న పాస్టర్లు, గ్రామీణ , పట్టణ పేద మిడిల్ క్లాస్ బిషప్ లు, నిస్వార్థ క్రైస్తవ నాయకులూ, వ్యక్తిగతంగా పరిచయం ఉన్న కొద్దిమంది సమూహము మాత్రమే తో ఈ మల్టీ పర్పస్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి మీ సహకారం , మీ ఆర్థిక సహాయం, మీ భాగస్వామ్య సహకారం, మీ నుండి మీ ప్రాంతములో ఉన్న అందరి సమాచారాన్ని మాకు అందించాలని ప్రభువు ప్రేమతో మిమ్మల్ని వేడుకుంటున్నాము. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 1800 3090 777 పిసిఎఫ్ సంస్థను అన్ని మండలాలు అన్ని జిల్లాల్లో సొంతంగా ఈ పేరు మీద లేదా పి సి ఎఫ్ టైటిల్ ముందు ఉంచి 'పిసిఎఫ్ తెలంగాణ' పిసిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్, పి సి ఎఫ్ ఉప్పల్ , పిసిఎఫ్ హైదరాబాద్ జిల్లా పేరు పిసిఎఫ్ మండల పేర్లుగా పెట్టుకుని మీ మీ ప్రాంతాల్లో మీరు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు వాటిని కూడా ఈ టోల్ ఫ్రీ నెంబర్ తో ఐక్యం చేసి ఒక కనెక్టివిటీని ఏర్పాటు చేద్దాం.

9- ఇట్టి హెల్ప్ లైన్ కొరకు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు జిల్లాలు డివిజన్లు నియోజకవర్గాలు మండలాలు మరియు గ్రామస్థాయిలో నుండి క్రైస్తవ మత విశ్వాసాలు గల తొమ్మిది రకములైన సేవలను అందించే వ్యక్తులను ఆహ్వానిస్తున్నాము అట్టివారికి వారి వారి తీర్మానము ఎంపికను బట్టి వారికి శాశ్వత మరియు తాత్కాలిక ఉద్యోగులుగాను వాలంటీర్లు గాను స్వచ్ఛంద సేవకులు గాను బిజినెస్ పార్టనర్స్ గాను ఎంపిక చేయనున్నాం వారిలో మొదటగా కావాల్సింది. కాబట్టి పిసిఎఫ్ టోల్ ఫ్రీ నెంబర్ను మరియు ఈ సేవలను అన్ని క్రైస్తవ సంస్థలు తమదిగా భావించి వీలైనంతవరకు ఎక్కువగా దీనిలో భాగస్వామ్యం పొందేందుకు ప్రయత్నం చేయండి, లోటుపాట్లు అభ్యంతరాలు ధైర్యంగా మాకు తెలియజేయండి వాటిని మేము తప్పకుండా పరిష్కరించి మీతో సహకరిస్తాం మీ సూచనలు మీ విజ్ఞప్తులను మేము అంగీకరిస్తాం.

10- ఇది చిన్న ప్రయత్నం కానీ చివరి ప్రయత్నం కాకుండా దీనిని అన్ని గ్రామాలు జిల్లా స్థాయిలోకి తీసుకువెళ్లండి వీలైనంత వరకు మీరు ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో ఈ సంస్థ తరపున పనిచేసేందుకు తీర్మానించుకొని ఈ సి ఎఫ్ టోల్ ఫ్రీ నెంబర్ కు మీ వివరాలు తెలియజేయండి, మరియు పి సి ఎఫ్ వెబ్సైట్లో మీ సమాచారాన్ని నమోదు చేసుకోండి పూర్తి భద్రతా ప్రమాణాలతో పలువురు మేధావుల సలహా సూచనలతో న్యాయ నిపుణుల సహకారంతో నిర్వహించబడుతున్న నీ టోల్ ఫ్రీ నెంబర్ లో మీ సమాచారము భద్రంగా పటిష్టంగా ఉంటుంది. తెలంగాణ , ఎపి అన్ని గ్రామాలలో పిసిఎఫ్ టోల్ ఫ్రీ నంబర్ గురించి ప్రచారము చేయుటకు, కరపత్రాలు, విజిటింగ్ కార్డ్స్, వాల్ పోస్టర్లు , ఫ్లెక్సీ బ్యానర్లు, టెక్స్ట్ మెసేజ్ , వాట్సాప్ గ్రూప్ లో సభ్యులను చేర్పించుటకు, కావలసిన డేటా ను సేకరించి అందించుటకు వాలంటీర్ లు కావలెను, అన్ని చర్చిల , అన్ని కులాల , అన్ని వర్గాల అన్ని డినామినేషన్ ల క్రైస్తవ విశ్వాసులు అర్జెంట్ గ కావలెను, ఆసక్తి గలవారు వెంటనే కాల్ చేయండి, మీ అర్హత, ఆసక్తి , మీరు చేసే పనిని బట్టి జీతము, కమిషన్ ఉండును , వర్క్ ఫ్రమ్ హోమ్ కూడా ఉంది, ఇంట్లో కంప్యూటర్, లాప్ టాప్ , ఇంటర్ నెట్ , మొబైల్ ఫోన్ ఉంటె చాలు, పార్ట్ టైం / ఫుల్ టైం , నైట్ షిఫ్ట్ , డే షిఫ్ట్ కూడా జాబ్ చేయొచ్చు. కాల్ చేయండి, ప్రతి మండలంలో 3 ముగ్గురికి ముందుగా పిసిఎఫ్ చేరిన వారికి 3 నెలల తర్వాత Rs 1000 విలువగల కొత్త మోడల్ బైబిల్ ఫ్రీ గిఫ్ట్ WHATSAPP 9505251777.9290761702.